గ్రామాల్లో పక్కాగా ఎన్నికల కోడ్ అమలు చేయాలి

విశాలాంధ్ర-భోగాపురం : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తహసీల్దార్ సురేష్ గ్రామ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీ లు ఆయా రాజకీయ నాయకులకు సమాచారం ఇచ్చి తొలగించాలన్నారు. రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలిపారు. భూములకు సంబంధించిన ఆన్లైన్ కోసం మ్యుటిటేషన్లు పెట్టిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలో విచారించి పరిష్కరించాలన్నారు. భూములు పైకి వెళ్లి వాస్తవాలను పరిశీలించాలని తెలిపారు. ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం చేయవద్దని తెలిపారు. ఏమైనా తప్పులు చేస్తే రైతులు ఆర్ఓఆర్ కోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. అంతవరకు వెళ్లకుండా మనం చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆర్ ఐ ఇమ్రాన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
విజయనగరం
పేజీ నెం. 8
మంగళవారం 5, నవంబర్ 2024

'స్థానిక' ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ ప్రారంభం

- ఉమ్మడి జిల్లాలో ఎన్నికలకు సిద్ధమైన యంత్రాంగం
- నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 727మంది ఓటర్లు

విశాలాంధ్ర-విజయనగరం: ఉమ్మడి జిల్లాల స్థానిక సంస్థల శాసనమండలి సభ్యుని ఉప ఎన్నికకు అధికార యంత్రాంగం సమాయత్తం అయింది. ఎన్నికలకు సంభందించిన నోటిఫికేషన్‌ను విజయనగరంలో సోమవారం విడుదల చేసారు. దీంతో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనట్లుగా చెప్పవచ్చు. నోటిఫికేషన్ విడుదల చేయడంతోపాటు ఉదయం 11గంటలనుంచే నామినేషన్ల స్వీకరణను ప్రారంభించారు. ఈఎన్నికలకు రిటర్నంగ్ అధికారిగా విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ వ్యవహరిస్తారు. అలాగే ఎఆర్‌వోలుగా విజయనగరం, పార్వతీపురం డిఆర్‌వోలు వ్యవహరిస్తారు. ప్రతీరోజూ ఉదయం 11గంటలనుంచి మద్యాహ్నం 3గంటల వరకు జెసి చాంబర్‌లో నామినేషన్‌లను స్వీకరిస్తారు. నవంబర్ 11న నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. 12న స్క్రూట్నీ, 14న ఉపసంహారణలు ఉంటాయి. 29న ఉదయం 8గంటలనుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఇక డిసెంబర్ 1న లెక్కింపు కాగా, 2వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని అధికారులు వివరించారు.

ఓటింగ్‌లో పాల్గొనేది వీరే..

ఉమ్మడి పార్వతీపురం, విజయనగరం జిల్లాలో స్థానిక సంస్థల ఓటింగ్‌లో పాల్గొనేవారిలో ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పోరేషన్ కార్పొరేటర్‌లు ఉంటారు. వీరితోపాటు ఉమ్మడి జిల్లాలోని 9మంది ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. సంఖ్యా పరంగా చూస్తే మొత్తం 125మంది కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, 540వరకు ఎంపిటిసిలు, 34మంది జెడ్‌పిటిసిలు ఉన్నారు. 9 స్థానాలలో ఖాళీలు ఉన్నాయి. పోలింగ్‌కు విజయనగరంలో ఒకటి, పార్వతీపురంలో ఒకటి కేంద్రాలను ఏర్పాటు చేసారు.

పార్టీ నియమించిన అభ్యర్థిని గెలిపించాలి : మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మించిన అభ్యర్థినే గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు. విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో సోమవారం పట్టణంలో గల వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే శంబంగి సమావేశం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బొత్స సత్యనా రాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయబోయే అభ్యర్థిని గెలిపించుకుందామని ఎంపీటీసీలకు జడ్పిటిసి లకు వార్డు కౌన్సిలర్లకు, దిశా నిర్దేశం చేశారు. విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఉపఎన్నికలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధిక సంఖ్య బలం ఉందని తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికలో విజయం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గం 4 మండలాల ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘం చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ తక్షణమే అమలు చేయాలి

ప్రతి ఒక్క రైతుకు రూ. 20వేలు పెట్టుబడి సాయం అందించాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట టౌన్: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు శృంగవరపుకోట మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం వద్ద సచివాలయం వద్ద ఏపీ రైతు సంఘం విజయనగరం జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఎన్నికలు హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి ఒక్క రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడిసాయం అందిస్తామని తెలియజేసింది కానీ నేటికీ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైనా ఇంతవరకు రాష్ట్రములో ఏ ఒక్క రైతుకు సాయం అందించలేదు కాబట్టి వెంటనే పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అలాగే విజయనగరం జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని పోలవరం ప్రాజెక్ ఎడమ కాలువ శృంగవరపు కోట ప్రాంతంలో డిజైన్ మార్చి నేరుగా చిలక ఇవ్వాలని దీనివల్ల రైతులకు నష్టం తగ్గుతుందని ప్రభుత్వానికి ఆదాయం ఏర్పడుతుందని తెలియజేశారు అలాగే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు ఈ ప్రాంతంలో ఉన్న రైతులకు తాటిపూడి రైవాడ నీరు ఎస్ కోట వ్యాపాద ఎల్‌కోట కొత్తవలస గంట్యాడ మండలాలకు తాగుకు సాగుకు ప్రతిఒక్క గ్రామానికి ఇవ్వాలని తెలియజేశారు. లేనియెడల భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఉన్న రైతన్నంతటికి అందరిని కూడగట్టి రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని పాలకులు కూడా ఈ రవి తాటిపూడి నీరు ఈ ప్రాంతం రైతులకు ఇచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజయనగరం జిల్లా సమితి సభ్యులు కొట్టాను సూర్యం మోపాడ రమణ ఎస్ శ్రీను బొగత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకై ఫాగింగ్ చర్యలు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగర పరిధిలో డివిజన్ల వారీగా దోమల నియంత్రణకై ఫాగింగ్ చర్యలను ప్రజారోగ్య సిబ్బంది ముమ్మరం చేశారు. ప్రతిరోజు సాయంత్రం ఫాగింగ్ యంత్రాలతో సిబ్బంది డివిజన్ల వారీగా వెళ్లి దోమల నియంత్రణా చర్యలను చేపడుతున్నారు. కమిషనర్ పి.నల్లనయ్య ఆదేశాల మేరకు రోజుకు ఒక డివిజన్ చొప్పున ఫాగింగ్ చేపడుతున్నారు. అలాగే వ్యాధులు సంక్రమించే ప్రాంతాలను గుర్తించి అధిక మొత్తంలో ఫాగింగ్ చర్యలను చేపడుతున్నారు. కాలువలు, చెరువులు, కుంటలలో స్ప్రేయింగ్ ను చేపడుతున్నారు. లార్వా దశలోనే దోమల నియంత్రణకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో స్ప్రేయింగ్ చేపడుతున్నారు. దోమలుగా రూపాంతరం చెందిన తర్వాత వాటిని నియంత్రించేందుకు ఫాగింగ్ ప్రక్రియను చేపడుతున్నారు. స్ప్రేయింగ్ కోసం టిమోఫాస్ట్, బయోటిక్స్, ఎబేట్ వంటి రసాయనాలను 1:10 నిష్పత్తిలో పిచికారి చేస్తున్నారు. ఫాగింగ్ కోసం పైరాత్రం, టెక్ మిలథిన్ ను వినియోగిస్తున్నారు. అంటు వ్యాధులు, ప్రమాదకర రోగాలకు దోమలే కారణమన్న విషయాన్ని ప్రజలంతా గుర్తించాలని కమిషనర్ పి. నల్లనయ్య స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి నీటి నిల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలి అన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్‌ను ముమ్మరం చేశాన్నారు.

పాఠశాల లేక విద్యార్థులు అవస్థలు

విశాలాంధ్ర- భోగాపురం : మండలంలోని ముక్కాం పంచాయతీ చోడిపిల్లి పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణం చేయాలని ఆ గ్రామానికి చెందిన చోడిపల్లి రమేష్ అనే యువకుడు సోమవారం తహసీల్దార్ సురేష్ తో పాటు మండల విద్యాశాఖ అధికారి రమణమూర్తికి ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల శిథిలావస్థకు చేరుకో వడంతో ఐదేళ్ల కిందట మూసివేశారని తెలిపారు. దీంతో విద్యార్థులు చాలామంది చదువుకు దూరం అవుతున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు. అందుకు పాత భవనాన్ని కూల్చి దాని స్థానంలో కొత్త భవనాన్ని వీలైనంత త్వరగా నిర్మించాలని ఆయన అధికారులను కోరారు.

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో మోటివేషన్ లెక్చరర్

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం ఉదయం బ్రహ్మ కుమారీస్ గరివిడి వారి ఆధ్వర్యంలో "ఇంపాక్ట్"(ఇంపార్టెన్స్ ఆఫ్ యాక్షన్స్) అనే అంశం పై మోటివేషన్ లెక్చరర్ జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి హేమలత మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సెల్ఫ్ మోటివేషన్ ఉండాలి. లక్ష్యాలను ఏర్పరచుకొని దానిని సాధించుకోవాలనే ధైర్యం ఉండాలి అని తెలిపారు. ప్రతి విద్యార్థి కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ,మంచి పని చేయడానికి ఏ సమయం అయినా ఒకటే అని తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరికి యోగ,ధ్యానంతో మానసిక ప్రశాంతత ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు. గతంలో చేసిన పొరపాట్లు,ఎదుర్కొన్న సమస్యలు పురావృతం కాకుండా చూడాలని సూచించారు.అనంతరం బ్రహ్మకుమారి వైష్ణవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాజిటివ్ ఆటిట్యూడ్ తో ఉండాలని తెలుపుతూ,అదే విజయానికి నాంది అని తెలిపారు. ప్రతి విద్యార్థి సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించి,బాధ్యతలు పట్ల ఇనిషియేషన్ తీసుకోవాలిని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశయాలను,ఆకాంక్షలు నెరవేర్చే విధంగా కృషి చేయాలని కోరారు.అలాగే విద్యార్థి విజయానికి కావలసిన సూచనలు,సలహాలు లఘు చిత్రాలు,వీడియోస్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరమణ,ఏఓ జి.అనిల్ కుమార్,వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్ : విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాలలో పర్యటించిన కమిషనర్ పి. నల్లనయ్య వివిధ అంశాలను పరిశీలించి వాటి పరిష్కారానికి మార్గాలను చూపారు. సోమవారం ఉదయం ట్యాంక్ బండ్ రోడ్డు వద్దనున్న ఫుట్ పాత్ ను ఆక్రమించిన చిరు వ్యాపారులను మందలిస్తూ ఫుట్ పాత్ మీద కాకుండా లోనికి వెళ్లాలని సూచించారు. అలాగే ఎల్ఐసి బిల్డింగ్ ఎదురుగా ఉన్న ప్రధాన కాలువను పరిశుభ్రపరచాలని పారిశుద్ధ్య పర్యవేక్షకులకు ఆదేశించారు. అనంతరం పూల్ బాగ్ చేరుకున్న ఆయన పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రహదారులకు ఇరువైపులా పొదలు చెట్లను తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. అక్కడున్న పార్క్ ప్రాంతంలో పెరిగిన పొదలు, తుప్పలను తొలగించాలని చెప్పారు. అనంతరం ఆ ప్రాంతంలో ఒక కాలువ నిరుపయోగంగా పడి ఉండడానికి గమనించారు. దీనిపై స్పందించిన ఆయన తక్షణమే కాలువలో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారాలను తొలగించాలని మరల కాలువను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ప్రజారోగ్యం మెరుగుపడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు మరింత చైతన్యవంతులై కాలువలు, రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. పొదలు, తుప్పలు ఎప్పటికప్పుడు జంగిల్ క్లియరెన్స్ చేయాలని సిబ్బందికి ఆదేశించామన్నారు.

మోడల్ కోడ్ ఖచ్చితంగా అమలు చేయండి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరంః ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. ఎన్నికల విధుల్లో నిమగ్నమైన అధికారులంతా అప్రమత్తంగా విధులను నిర్వహించాలని, నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల శాసన మండలి స్థానానికి సంబంధించి, ఉమ్మడి జిల్లా తాసిల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ అంబేద్కర్, జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను, షెడ్యూల్‌ను వివరించారు. విజయనగరం జిల్లాలో 402 ఓట్లు, పార్వతీపురం జిల్లాలో 325, మొత్తం 727 ఓట్లు ఉన్నాయని తెలిపారు. 8వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించి, తుది ఓటర్ల జాబితాను ఈనెల 10న ప్రకటిస్తామని చెప్పారు. గతంలో మాదిరిగానే విజయనగరం ఆర్‌డిఓ కార్యాలయంలో, పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌ను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. మోడల్ కోడ్ అమలు చేయడానికి పాత ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రతీ మండలానికి తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ, ఎస్‌హెచ్ఓ, వీడియోగ్రాఫర్‌తో ఒక ఎంసిసి బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం మన జిల్లాలోనే ఈ ఎన్నిక జరుగుతోందని, కాబట్టి అందరి దృష్టీ ఈ ఎన్నికపైనే ఉంటుందన్నారు. ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులను నిర్వహించాలని సూచించారు. సాధారణ ఎన్నికల తరహాలోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ, మోడల్ కోడ్‌ను పకడ్బంధీగా అమలు చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, నాయకుల నిర్వహించే సమావేశాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఎవరూ పాల్గొనకూడదని చెప్పారు. రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఫెక్సీలు, పోస్టర్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు. నగదు, మద్యం అక్రమ రవాణాపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల చిత్రపటాలను తొలగించాలన్నారు. తనిఖీలు, సోదాలు చేసేటప్పుడు తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని చెప్పారు. ర్యాలీలు, ప్రదర్శనలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్‌పి స్పష్టం చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెసి సేతు మాధవన్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్‌ను వివరించారు. ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, 12న స్క్రూటిని నిర్వహించి, నామినేషన్ల ఉప సంహరణ అనంతరం 14న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఈ నెల 28న ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు వరకు బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగుతుందని, డిసెంబరు 1న ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనావళిని పాటించేందుకు జిల్లాలో ఎంసిఎంసి బృందాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నిక నిర్వహణకు, ఓట్ల లెక్కింపు ప్రక్రియలను చేపట్టేందుకు అధికారులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా రెండు జిల్లాల రెవెన్యూ అధికారులను నియమించడం జరిగిందని జెసి వివరించారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమీషను నోటిఫికేషను జారీ చేయడంతో ఎన్నికలను సజావుగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమీషను ఆదేశాలు, ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ జూమ్ కాన్ఫరెన్సు నిర్వహించి, ఎన్నికల నిర్వహణలో చేపట్టాల్సిన చర్యలు గురించి పోలీసు అధికారులకు దిశా నిర్ధేశం చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రాష్ట్ర ఎన్నికల కమీషను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషను జారీ చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజా ప్రతినిధులు నిర్వహించే సమావేశాలకు హాజరు కావద్దని, వారు హాజరయ్యే సమావేశాలు, సందర్శనలకు సైరన్ మ్రోగిస్తూ పైలట్ గా వెళ్ళవద్దన్నారు. ఎన్నికల సమావేశాలు, ర్యాలీలకు మరియు ప్రచారంకు వినియోగించే లౌడు స్పీకర్లుకు సంబంధిత అధికారుల నుండి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమించిన వారిపై దాడులు నిర్వహించేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా ఎం.సి.సి. టీంలను, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, ఎస్.రాఘవులు, ఎస్పీ సిఐ ఎవి లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదె, పలువురు సిఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

వెలువడ్డ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్



విశాలాంధ్ర-జామి: శాసనమండలి సభ్యుని ఎన్నికకు సంభందించిన నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. ఈఎన్నికల నోటిఫికేషన్ పత్రాలను ఎంపిడివో నీలం అప్పలనాయుడు, ఇవోపిఆర్‌డి ఉమాలు సోమవారం కార్యాలయ నోటీసు బోర్డులో అంటించారు. ఎన్నికలకు సంభందించిన షెడ్యూల్‌ను ఈపత్రాలలో పొందుపర్చా మని తెలిపారు. ఈఎన్నికలలో ఓటర్లుగా ఉన్నవారు వారి ఓటుహక్కుగురించి ముందుగా జాబితా చూసి తెలుసుకోవాలన్నారు.

గచ్చలవలస విద్యుత్ సబ్ స్టేషన్ ఉద్యోగిపై రైతుల ఫిర్యాదు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండలం గచ్చలవలస విద్యుత్ ఉపకేంద్రంలో పనిచేస్తున్న ఆపరేటర్ రఘు రైతులకు అవసరమైన సేవలు అందించడం లేదని సంకుపాలంతోపాటు పలు గ్రామా లకు చెందిన రైతులు ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి 10 గంటలకు విద్యుత్ ఉపకేంద్రము నుంచి 3 ఫేస్ విద్యుత్ సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీవిద్యుత్ సరఫరా చేయలేదన్నారు. గచ్చలవలస విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ ఉప కేంద్రం వద్దకు వెళ్లి ఆపరేటర్ తో మాట్లాడగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని రైతులు తెలిపారు. దీంతో తాము అధికారులకు ఫిర్యాదు చేశా మని రైతులు తెలిపారు. చివరకు ఉన్నతాధికారులు స్పందించడంతో వ్యవ సాయ భూములకు విద్యుత్తు ఇవ్వవలసిన సమయంలో విద్యుత్ పునరుద్ధరించారని రైతులు తెలిపారు.. ఈ విషయాన్ని ట్రాన్స్కో డిఈఈ డివి రమణ వద్ద విశాలాంధ్ర ప్రస్తావించగా సంబంధిత ఆపరేటర్ తో మాట్లాడి రైతులకు విద్యుత్తు సరఫరాను అమలులోకి తెచ్చారన్నారు. ఇప్పటికీ గతంలోనూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండటంతో హెచ్చరించి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు డిఈఈ డివి రమణ తెలిపారు. పై అధికారులు సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని డి ఈ ఈ డి రమణ తెలిపారు.

వేణుగాన విధ్యాంసులు కామేశ్వరరావుకు వాద్య ప్రవీణ బిరుదు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : విజయవాడలో ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ సంగీత సంస్థవారు ఈనెల 3 న విజయనగరం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, వేణుగాన విద్వాంసులు మోదెకుర్తి వెంకట కామేశ్వరరావుకు "సునాద వేణు వాద్యప్రవీణ" అనే బిరుదుతో ఘనంగా సత్కరించారు. కామేశ్వరరావు ప్రస్తుతం రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ లో సీనియర్ వేణుగాన అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. సత్కార గ్రహీత కామేశ్వరరావును మ్యూజిక్ అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి,అధ్యాపకులు డాక్టర్ పద్మప్రియ,శారద,శిరీష, వంశీకృష్ణ,రామ చరణ్, భానుహర్ష, బాలాజిస్వామి,రవికుమార్,కాళ్ళ నిర్మల,మహేశ్వర రావు,ఉమ, రంగాజి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా అకాడమీ సభ్యులు డాక్టర్ డి.వి.శ్రీకాంత్, ఉసిరికల చంద్రశేఖర్ రావు, మేఘరాజ్ రాజీ,కాపుగంటి రవి, డాక్టర్ రాదికారాణి,చిన వీరభద్ర రావు,సంగీతాభిమానులు, విద్వాంసులు ప్రశంసించారు.

ఘనంగా గణిత మేధావి శకుంతలా దేవి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యా యులు ఆతవ రవిశంకర్, రమేష్ నాయుడు ఆధ్వర్యంలో హ్యూమన్ కంప్యూటర్ శకుంతలాదేవి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శకుంతలా దేవి చిత్రపటానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి.పి.ఏ.రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు.లెక్కలలో మానవ యంత్రం,గణిత శాస్త్రవేత్త, ఖగోలా శాస్రవేత్త,కావడమే కాకుండా మంచి మానవతా వాదని కొనియాడారు.గణిత ఉపాధ్యాయులు ఆతవ రవిశంకర్ మాట్లాడుతూ ఆమె జీవిత విశేషాలను తెలిపారు. మానవునిలో ఆలోచనశక్తి,తార్కిక తత్వంపెంచేది గణితమేనని కావున విద్యార్థులందరు గణితం నేర్చుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుడు రమేష్ నాయుడు మాట్లాడుతూ ఆమె రచనలు, గణితంలో ఆమె ప్రపంచంలో చేసిన గణిత అవధానములు గురించి వివరించారు.అనంతరం విద్యార్థులందరికి ఆమె జీవిత విశేషాలపై వకృత్వ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

మారేడు చెట్టు చుట్టూ శాశ్వత రక్షణ కంచె నిర్మాణం

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: బెహరా చెరువు గట్టు పైనున్న మారేడు చెట్టు చెట్టూ ఉన్న డొంక లను తొలగించి ఈ చెట్టు చుట్టూ శాశ్వత రక్షణ కంచెను నిర్మిస్తున్నట్లు జియో వ్యవస్థాపకుడు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు. ఈ నిర్మాణం కొరకు స్వచ్ఛందంగా ఇంటి కోటేశ్వరరావు ముప్పై వేల రూపాయలను అందజ్జేశారని ఇంటి రమణ, పూడి రాజు, దాడి సత్యన్నారాయణ, గేదెల కుటుంబాల వారు మరియు దత్త సాయి మందిర కమిటీ సభ్యులు శ్రమ దానము చేశారన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మారేడు చెట్టు మూలంలో లింగ రూపంలో ఉన్న మహదేవుడైన శివుడిని పూజించడము ఎంతో పుణ్యప్రదంగా శివ భక్తులు భావిస్తారన్నారు. వాత, కఫ, పిత్త సంబంధిత దోషాలు, మలబద్ధకం, కామెర్ల వ్యాధి, కుష్టువ్యాధి నివారణలో మారేడు చాలా ఉపకరిస్తుందని ఆయుర్వేద వైద్య శాస్త్రం చెబుతోందని అందువలన ఈ చెట్లను రక్షించడము కర్తవ్యంగా అందరూ భావించి, మరిన్ని మారేడు మొక్కలను నాటాలని అన్నారు. నాటిన రావి, వేప, మర్రి తదితర దేవతా వృక్షాల చుట్టూ కూడా చేపట్టే నిర్మాణాలకు తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తామన్నారు.

జీడి రైతులకు పంట బీమా తో లబ్ధి

ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: వాతావరణ పరిస్థితుల ప్రభావంతో జీడి పంట దిగుబడి తగ్గుతున్న నేపథ్యంలో జీడి పంటకు ఇన్సూరెన్స్ చేసుకుంటే జీడి రైతులు నష్టపోకుండా ఉంటారని చీపురుపల్లి ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ చంద్రశేఖర రావు అన్నారు. ఎకరా జీడి పంటకు రైతు వాటా ప్రీమియము 1500 రూపాయలు చెల్లిస్తే ఇన్సూరెన్స్ గరిష్ట లబ్ధి 30 వేల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ లబ్ధి పొందాలంటే ప్రతి ఒక్క రైతు వన్ బి, ఆధార్ నకలు, బ్యాంకు ఖాతా, వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారుల నుండి పంట నిర్ధారణ ధ్రువీకరణ పత్రం అవసరమని అన్నారు. మండలంలో ఉన్న ప్రతి ఒక్క జీడు రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

సీతంలో టిసిఎస్ వారిచే ఇంటరాక్టివ్ సెషన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బిల్డింగ్ సొల్యూషన్సన్ "ఎ బడ్డింగ్ ఇంజనీర్స్ స్టార్టర్ కిట్" అనే ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టి.సి.ఎస్. సంస్థకు చెందిన ఐటి అనలిస్ట్ భాను పవన్ రిసోర్స్ పర్సన్‌గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఔత్సాహిక ఇంజనీర్లకు అవసరమైన అంశాలపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డేటా సైన్స్, ప్రోగ్రామింగ్, కోడింగ్, డేటా సెట్‌లు, సైబర్ సెక్యూరిటీ మరియు బి.ఐ.ఒ.ఎస్ వంటి రంగాలను గురించి వివరించారు. వృత్తిలో రాణించడానికి ద్వంద్వ లక్ష్యాలను ఏర్పరచుకోవడం యొక్క ప్రాముఖ్యతను అతను వివరించారు . అలాగే హ్యాండ్-ఆన్, అప్లికేషన్-ఓరియెంటెడ్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యతను చర్చించారు. కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి. శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, అధ్యాపకులు, మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో జరుగుతున్న రీ సర్వే భూ సమస్యలను సదస్సులను వినియోగించుకోవాలని రీ సర్వే హెచ్ డి టి రవి కిరణ్ మండల సర్వేయర్ వి సాయికుమార్ తెలిపారు. సోమవారం వెలగవలస గ్రామంలో నిర్వహించిన రీ సర్వే భూ సమస్యల సదస్సును అందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో ఇంతవరకు 12 గ్రామాల్లో జరిగిన రీ సర్వే రెవెన్యూ సదస్సులకు 674 దరఖాస్తులు వచ్చాయని అందులో మోటేషన్లు కొరకు323, జాయింట్లు339, సర్వే నెంబర్ కొరిలేషన్-6, విస్తీర్ణ మార్పులు-2, పట్టాదారుపాస్ పుస్తకాలు3, కి దరఖాస్తులు వచ్చాయని వీరందరికి సమస్యలపై తిరిగి రసీదులు ఇవ్వడమైనదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ముచ్చి తిరుపతిరావు, మరియు వీఆర్వో బృందం రవికుమార్, సుధాకర్, సర్వే బృందం పాల్గొన్నారు.

విగ్రహాలకు ముసుగులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: విశాలాంధ్ర కథనానికి స్పందించిన అధికార్లు సోమవారం ఎస్. కోటలో ఎన్నికల నిబంధనలు బేకాతర్. అనే శీర్షక కు స్పందించి ఎంఆర్ఓ అరుణకుమారి తమ సిబ్బంది తో మండలం లో గల రాజీకియా నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడిగించారు, అలాగే ఎస్.కోట మేజర్ పంచాయతీ ఇ.ఓ అనురాధ పట్టణంలో గల ఫ్లెక్సిలను తొలగించారు.

నవంబరు మూడో వారం నుంచి ధాన్యం కొనుగోలు

రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

3.40 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

ధాన్యం సేకరణ సిబ్బంది శిక్షణలో జేసీ సేతుమాధవన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలో రైతుల నుంచి ధాన్యం సేకరణను నవంబరు మూడో వారం నుంచి ప్రారంభించనున్నట్టు జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ చెప్పారు. జిల్లాలో నవంబరు 15 తర్వాత వరికోతలు మొదలయ్యే అవకాశం వుందని, మూడో వారం నుంచి ధాన్యం వస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని రైతుసేవా కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే సాంకేతిక సహాయకులు, డేటా నమోదు ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నగరంలోని ఆనందగజపతి ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు లోబడి వున్న ధాన్యాన్ని మాత్రమే రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు లోబడే విధంగా మెరుగుపరచి సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ-పంట నమోదు చేసుకొని ఈ-కెవైసి పూర్తయిన రైతులు, తమ ధాన్యం విక్రయించేందుకు సిద్ధమైన రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులను ఉచితంగా సరఫరా చేస్తామని, ఒకవేళ రైతులు వాటిని స్వయంగా సమకూర్చుకొంటే అందుకు అయిన ఖర్చులను ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా చెల్లిస్తుందన్నారు.

కల్లంలో ధాన్యాన్ని సంచుల్లో నింపడం, తూకం వేయడం, సంచులు కుట్టడం, వాటిని వాహనంలోకి లోడ్ చేయడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ధాన్యాన్ని వాహనంలోకి లోడ్‌చేసిన తర్వాత కల్లం నుంచి రైతులు కోరిన మిల్లుకు చేర్చేవరకు దూరం ఎంతైనా రవాణా చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. సాధారణ రకం(కామన్) క్వింటాలు(100 కేజీలు)కు రూ.2300, 40 కేజీలకు రూ.920, 80 కేజీలకు రూ.1840 వంతున కనీస మద్ధతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. గ్రేడ్-ఏ రకం ధాన్యంకు రూ.2320, 40 కేజీలకు రూ.928, 80 కేజీలకు రూ.1856 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు తమ ధాన్యం రైతుసేవా కేంద్రాల ద్వారా తప్పనిసరిగా విక్రయించాలనే నిబంధన ఏమీ లేదని, తమకు బయట మార్కెట్‌లో అధిక ధర లభిస్తే విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మీనాకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు, జిల్లా సహకార అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: హిందువులు అత్యంత భక్తిశ్రద్ధల తో జరుపుకునే మాసాలలో కార్తీకమాసం ముఖ్యమైనది. ఈ నెలలో ముఖ్యంగా సోమవారాలు భారీ సంఖ్యలో శివాలయాలను దర్శించుకుంటారు. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలో ఉన్న శివాలయాలన్నీ ఉదయం నుండే భక్తులతో కిటకిటలాడాయి. అందులో ముఖ్యంగా ఎన్నో ఏళ్లగా ప్రతిరోజు విశేష పూజలు అందుకుంటున్న శివాలయంలో వీధిలో ఉన్న ఉమా రామలింగేశ్వర దేవాలయం, మూడు కోళ్ల, పశుపతి నాదేశ్వర దేవాలయం,తదితర దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.సంబంధిత దేవాలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూశారు.

పాఠశాల సందర్శనలో ఎంఈఓ పి.బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సింగరాయి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు,తరగతి గదులు,పాఠశాల మరుగుదొడ్లను, వంటగది, విద్యార్థులు తాగే రన్నింగ్ వాటర్ ను పరిశీలించారు.అంతరం విద్యార్థులతో తెలుగు ఇంగ్లీష్ చదివించడం, రాయించడం, చతుర్విధ ప్రక్రియలు చేయించడం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

44 మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో అక్రమం గా మద్యం అమ్ము తున్నట్లు పట్టణ సీఐ సతీష్ కుమార్ కు రాబడిన సమాచారం మేరకు హెడ్ కానిస్టే బుల్ చిక్కాల నాగేశ్వ రరావు సిబ్బందితో నిన్న రాత్రి బొబ్బిలి పట్టణంలోని బెస్తా వీధిలో అదే వీధికి చెందిన ముంత గౌరీ శంకర్ నుండి సుమారు 5,530 రూపాయల విలువ గల 44 మద్యం సీసాలతో పట్టు వడడంతో వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు లో అక్రమ మద్యం అమ్మేవారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ భూమితో మాకు సంబంధం లేదు

అట్టాడ లేఅవుట్ ప్రతినిధుల వెల్లడి

విశాలాంధ్ర -జామి: మండలంలోని అట్టాడ గ్రామంలో ఆరేళ్ల క్రితం ఏర్పాటుచేసిన భారీ లేఅవుట్ లో ప్రభుత్వ భూమి ఉందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో లేఅవుట్ ప్రతినిధులు స్పందించారు. భీమునిపట్నం హౌసింగ్ సొసైటీ పేరుతో దాదాపు 30 ఎకరాలకు పైగా అట్టాడ రెవెన్యూలో కొనుగోలు చేసి నిబంధనల ప్రకారం లేఅవుట్ వేయడం జరిగిందని, లేఅవుట్ ప్రతినిధి చైతన్య వెల్లడించారు. లేఅవుట్ కు అనుకొని ప్రభుత్వ భూమి ఉన్నదని, ఆ భూమితో మాకు సంబంధం లేదని వివరించారు. గత పంచాయితీ పాలకులు ఖాళీగా ఉన్న భూమిని మెయింటెన్స్ నిమిత్తం మాకు అప్పగించారని, వారికి అవసరమైన నేపథ్యంలో ఆ భూమిని వారే తీసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంలో మాకు ఎటువంటి సంబంధం లేదని వివరించారు..

యండియు ఆపరేటర్లు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

సివిల్ సప్లై ఉప తహసిల్దార్ రెడ్డి సాయి కృష్ణకుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి: గత ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ సరుకులు పంపిణీకి ఏర్పాటుచేసిన ఎం డి యు ఆపరేటర్లు కొంతమంది ప్రభుత్వ రేట్ల కన్నా అధిక రేట్లు రేషన్ లబ్ధిదారుల నుండి వసూలుకు పాల్పడుతున్నారని వచ్చిన ఆరోపణల పైన సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్ పట్టణంలో పరిశీలన చేశారు. ఎవరైనా ఆపరేటర్లు అధిక రేట్లు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కందిపప్పు కిలో 67 రూపాయలకు బదులుగా 70 రూపాయల వసూలు చేస్తున్నారు అని విషయమై కోరాడ వీధిలో రేషన్ డీపో నెం.0283304 పరిధిలో గల యండియు నెం.18 వారు పంపిణి చేస్తున్న వీధిలో విచారణ చేపట్టారు . సదరు యుండియు వాహనం వద్ద నిత్యావసర సరుకులకు సంబంధించి ధరల పట్టిక ప్రదర్శించి యుండలేదు. కావున సదరు యండియు ఆపరేటర్ కి నిత్యావసర సరుకులకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ,నిత్యవసర సరుకులు ప్రభుత్వం బియ్యం - ఉచితంగా కందిపప్పు - కిలో 67.00 రూపాయలు పంచదార - 1/2 కిలో 17.00 రూపాయలకు కార్డుదారులకు అందిస్తుందని , ఎక్కడైనా అధిక ధరలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చినచో సంబంధిత యండియు ఆపరేటర్లుపై తగు చర్య తీసుకొనబడునని హెచ్చరించారు. రేషన్ లబ్ధిదారులు నుండి అధిక రేట్ల కోసం చేస్తే సివిల్ సప్లై ఉప తాసిల్దార్ కు ఫిర్యాదు చేయాలనికోరారు.

వీఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

విఆర్ఏ ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గ్రామ రెవెన్యూ సహాయకులు సమస్యలు పరిష్కారం చేయాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వి అర్ ఏ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ధర్నా ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 700 మంది విఆర్ఏ లు రెవెన్యూ వ్యవస్థలో క్రింది స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తున్నారన్నారు. వీరిలో అత్యధికులు దళితులు, ఆర్థికంగా వెనుకబడిన వారు చాలి,చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతూ జీవితాలను గడుపుతున్నారన్నారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. అయినప్పటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదన్నారు. సరికదా వి అర్ ఏ లను జగన్మోహన్ రెడ్డి మోసం చేశారన్నారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. సి సి ఎల్ ఎ గతంలో ఇచ్చిన రూల్స్ కు విరుద్ధంగా ప్రస్తుత సి సి ఎల్ ఎ ఆఫీసు నుండి రాత్రిపూట వి ఆర్ ఎ లు నైట్ వాచ్ మెన్ డ్యూటీలు, ఇసుక రీచ్ వద్దడ్యూటీలు చేయాలని మెమో నెం: (02-30222/1/256-1/2024) జారీచేయడం బాధాకరమన్నారు. అదేవిధంగా మన జిల్లాలో అధికారుల ఇళ్ళవద్ద కూడా డ్యూటీలు చేయాలని లేనిచో ఉద్యోగాలు ఊడపికిస్తామని బెదిరిస్తున్నారన్నారు. తక్షణమే పై ఉత్తర్వులు ఉప సంహరించుకోవాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్లు వీఆర్వో తదితరు పోస్టుల్లో అర్హులైన విఆర్ఎలను నియమించడం ద్వారా ప్రమోషన్లు కల్పించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. వి ఆర్ ఎ ల కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్రంలో అమలౌతున్న విధంగా మన రాష్ట్రంలో కూడా వీఆర్ ఎ లకు పే స్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. నామినీలుగా పనిచేస్తున్న వారందరిని విఆర్ఏ లుగా గుర్తించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వి.ఆర్.ఏ లకు ప్రమోషన్లు కల్పించాలనీ, నామినీలను వి.ఆర్.ఏ లుగా గుర్తించాలనీ డిమాండ్ చేశారు.చీపురుపల్లి ఆర్డీవో తమ ఇంటి వద్ద వీఆర్ ఏ లతో డ్యూటీ చేయించుకునే పద్ధతిని విడనాడాలన్నారు. ధర్నా లో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.గురుమూర్తి, జి.వెంకన్న వి అర్ ఏ లు పాల్గొన్నారు.

వైద్యాధికారులపై కలెక్టర్ అంబేద్కర్ ఆగ్రహం

డయేరియా అదుపునకు కట్టుదిట్టమైన చర్యలకు ఆదేశం

ఇంటింటికి సర్వే, ఓఆర్ఎస్ పంపిణీ

పూసపాటిరేగ మండలంలో పర్యటన

విశాలాంధ్ర -పూసపాటి రేగ/విజయనగరం : డయేరియాను అదుపు చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. ఆయన సోమవారం పూసపాటిరేగ మండలంలో పర్యటించారు. వైద్యారోగ్యశాఖ పనితీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను ఆరా తీశారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అతిసారాన్ని అదుపు చేయడంలో వైద్యులు విఫలం అవుతున్నారని కలెక్టర్ మండిపడ్డారు. పరిస్థితి ఇలాగే ఉంటే చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. డయేరియా వ్యాధి ప్రబలిన ఎరుకొండ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. వైద్య శిబిరాన్ని సందర్శించి, అక్కడ అధికారులతో సమీక్షించారు. గ్రామస్తులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకు న్నారు. డయేరియా వ్యాధి రావడానికి కారణాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమా లను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యంపై సర్వే చేయాలని, ముందుజాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామంలో దండోరా వేయించాలని, పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులకు ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని, కొద్ది రోజులు పాటు వైద్యులు చెప్పిన సూచన పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని, ఆహార నియమాలను పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా పంచాయతీ అధికారి టి.వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ బి.ఉమాశంకర్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్ భాస్కరరావు, ఆర్డిఓ డి.కీర్తి, తాసిల్దార్ తాడ్డి గోవింద, ఎంపీడీవో రాధిక, మెడికల్ ఆఫీసర్ రాజేష్ వర్మ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తగ్గించిన పాల ధరను యధావిధిగా కొనసాగించకుంటే విశాఖ డెయిరీ ని ముట్టడిస్తాం...

ఎస్.కోట రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్ : తగ్గించిన ఆవుపాల ధరను పెంచి యధావిధిగా కొనసాగించుకుంటే విశాఖ డైరీ ముట్టడిస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రపు సూర్యనారాయణ హెచ్చరించారు. పట్టణములోని సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో పాల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లోకవరపు ఆదినారాయణ అధ్యక్షతన ఏపీ పాల రైతుల సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ పాల రైతుల ప్రతినిధులు, పొలిటికల్ పార్టీ నాయకులతో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా మరపు సూర్యనారాయణ మాట్లాడుతూ. ఉత్తరాంధ్ర జిల్లాలో గ్రామీణ ప్రజానీకం ప్రధాన జీవనాధారం వ్యవసాయమని సరైన నీటి వనరులు లేక కరువుతో పంట గ్యారంటీ లేక నష్టపోతున్నారని ఈ పరిస్థితులలో గ్రామీణ రైతులు, కౌలుదారులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగులు ఉత్తరాంధ్ర గ్రామీణ ప్రజానీకంలో సగభాగం పాడి పశువులను పోషణ చేస్తూ పాలు ద్వారా వచ్చే ఆదాయమే ప్రధాన కుటుంబ పోషణగా జీవితాలను వెల్లబోస్తున్నారని ఈ కాలంలో పాడిపశువుల పోషణకు అవసరమైన అన్ని ఖర్చులు పెరిగినందున పాలధర గిట్టుబాటు కాక పోషణ భారమవుతుందని విశాఖ డెయిరీ కి ఉత్తరాంధ్ర జిల్లాల పాల రైతులు సుమారు మూడు లక్షల 50 వేల మంది రోజు తొమ్మిది లక్షల లీటర్ల పాలును డైరీకి పంపిస్తున్నారని పాల రైతులు కష్టార్జితంతో అభివృద్ధి చెందిన విశాఖ డైరీ సహకార రంగం నుండి కంపెనీల చట్టంలోకి మారి అనేక సంవత్సరాల నుండి వచ్చిన లాభాలు ఆస్తులు యాజమాన్యం అన్యాక్రాంతం చేస్తుందని ఇప్పుడు నష్టాల్లో ఉన్నదని అందుకోసం ఆవుపాల ధర తగ్గించి రైతులకు అన్యాయం చేస్తున్నారని డైరీకి సుమారు మూడు లక్షల మంది రైతులు 70 లక్షల లీటర్ల ఆవుపాలను పంపిస్తున్నారని ఒక్క ఇంటికి రెండు రూపాయల అరవై పైసల నుండి నాలుగు రూపాయలు తగ్గించి పాల రైతులకు రావలసిన కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని అన్నారు. పాల రైతుల సంఘం జిల్లా కార్యదర్శి గొంపా కృష్ణమూర్తి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వారంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. పాల రైతులకు విశాఖ డైరీ యాజమాన్యం తగ్గించిన ఆవు పాలు ధర వెంటనే వెనక్కి తీసుకుని పాలు ధర పెంచాలి,రైతుకి ఇచ్చే పాలు ధరలో తగ్గించిన బోనస్సు ఇవ్వడం కాకుండా డైరీ లాభాల నుంచి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి బోనస్ ఇవ్వాలని విశాఖ డెయిరీ ని కంపెనీ చట్టం నుండి సహకార రంగంలోకి తేవాలని అన్యాక్రాంతమైన ఆస్తులను వెనక్కి తేవాలని, విశాఖ డెయిరీలో అవినీతిపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయించి దోషులను శిక్షించాలని,ఆవు పాలు లీటర్ కు రూ.50లు, గేదె పాలుకు లీటరుకు రూ.80లు చొప్పున కనీస ధర ఇవ్వాలని పశువులకు పెట్టే దాన ఖర్చులో75% రాయితీతో ఇవ్వాలని ఇన్సూరెన్స్ ప్రీమియం పశువులకు, పశువులను మేపే రైతన్నలకు కంపెనీయే భరించాలని రాయితీతో కూడిన పాల పశువులను డెయిరీ నుంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో ఏడవ తేదీన అనకాపల్లిలో జరిగే సమావేశంలో కార్యాచరణ రూపొందించి విశాఖ డైరీ ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. రాంబాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లోకవరపు ఆదినారాయణ, గొంప కృష్ణమూర్తి, జామీ టిడిపి నాయకులు పెద్దబాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్, సహాయ కార్యదర్శి మద్దిల రమణ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల మణిబాబు, చింతాడ గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం,వసాది ఎంపీటీసీ సభ్యులు గోవిందరావు, కృష్ణాపురం సర్పంచ్ యామినీ దేవి,గిరిజన సంఘం డివిజన్ నాయకులు జరత గౌరీష, చలుమూరు వెంకటరావు,వి కోటేశ్వరరావు, చేలికాని ముత్యాలు,సిహెచ్ కుమారి,సిరికి నీరజ పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయం అందజేత

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : విజయనగరం బాలజీనగర్‌లోని అమ్మ సేవా సొసైటి విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 1,00,116/- చెక్కును విరాళంగా సోమవారం అశోక్ బంగ్లాలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు కి అందించారు.

బాల్ బ్యాట్మెంటన్ కు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత నెల 24న నిర్వహించిన జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అండర్ 14/17 బాయ్స్ మరియు గర్ల్స్ సెలక్షన్స్ లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎల్. శశి కుమార్, మాధురి, లక్ష్మణ్, శ్రీనిధి సెలెక్ట్ అయ్యారని వీరు అన్నమయ్య జిల్లా ముంచర్ల గ్రామంలో ఈనెల 6, 7 తేదీలలో నిర్వహించే బాల్ బ్యాట్మెంటన్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు జి జగదీశ్వర్ రావు, బి రామకృష్ణ మాస్టారు మరియు సిబ్బంది అభినందించారని వ్యాయామ ఉపాధ్యాయులు జి లక్ష్మణరావు తెలియజేశారు.

జీడి మామిడి తోటల భీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలి

విశాలాంధ్ర-శృంగవరపు కోట టౌన్: జీడి మామిడి తోటల భీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలని లోక్ సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి కాండ్రేగుల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో సుమారు 14 వేల ఎకరాలలో జీడు మామిడి తోటలను రైతులు సాగు చేస్తున్నారని వీరంతా చిన్న ,సన్నకారు రైతులతో పాటు ఎక్కువగా షెడ్యూల్ తెగల వారికి చెందినవారని పంట నష్ట బీమా ఎకరానికి 1500 రూపాయలు ప్రీమియం ఏ విధంగా చెల్లించగలరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయంపై అధికారులు కూడా ప్రభుత్వానికి సూచనలు చేసిన కనీసం పరిగణలో కూడా తీసుకోలేదు ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతులకి ఆదుకునే దిశగా అన్ని గంటలకు ఉచిత బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేసిందన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ఏడాది పూర్తిగా పంట నష్టం జరిగి రైతులు లబో దబో మంటుంటే ఇప్పుడు స్వచ్ఛందంగా వచ్చి పంట నష్ట భీమా ప్రీమియం చెల్లించడం అనడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి పూర్తిగా బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించి, జీడి మామిడి తోట రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మూలబోడ్డవర జీడి రైతులు పాల్గొన్నారు.

పులియబెట్టిన పెరుగు ఉండగా .. రసాయన యూరియా దండగ

విశాలాంధ్ర-చీపురుపల్లి : సోమవారం మండలంలోని కర్లాం యూనిట్ లో ఉన్న కర్లాం గ్రామంలో ఉన్న శ్రీ రమణ భగవాన్ గ్రామ సంఘం లో ఉన్న పాపారత్నం సంఘ సభ్యురాలు చిలుకూరి మంగమ్మ భర్త మహేష్ వేసిన ఒక ఎకరం మొక్కజొన్న పంటకు విషపూరితమైన రసాయన యూరియాకు ప్రత్యామ్నాయంగా 15 రోజులు పులియ బెట్టుటకు గాను ఆవు పెరుగును కర్లాం యూనిట్ ఇంచార్జ్ బూరాడ శ్రీనివాసరావు సూచన మేరకు ఆవు పెరుగును రాగి పాత్రలు వేసి పులియ పెట్టించాను అని ఐ సి ఆర్ పి వాకపల్లి సంతోషి (తెలియజేశారు. పులియపెట్టిన మూడు లీటర్లు ఆవు పెరుగును తే 20-11-2024 దిన 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయిస్తామని తెలియజేసిరి. ఈ విధముగా 15 రోజులు పులియబెట్టిన పెరుగును అన్ని రకాల పంటలపై రెండుసార్లు పిచికారి చేసిన ఎడల ఎటువంటి విషపూరితమైన రసాయన యూరియా వినియోగించకుండా సమర్థవంతంగా అన్ని రకాల పంటలను పండించవచ్చును అని కర్లాం యూనిట్ ఇంచార్జ్ బూరాడ శ్రీనివాసరావు తెలియజేశారు. కర్లాం యూనిట్లో . బూరాడ శ్రీనివాసరావు, కర్లాం గ్రామ ఐ సి ఆర్ పి వాకపల్లి సంతోషి .మెట్టపల్లి గ్రామ ఐ సి ఆర్ పి మీసాల గోవిందరావు నిమ్మలవలస గ్రామ ఐ సి ఆర్ పి సిగ గోవింద రావు ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఐ సి ఆర్ పి లను రైతులు వారి వారి పంటలకు సంబంధించిన సూచనలు సలహాలు కొరకు పై నంబర్లను సంప్రదించవచ్చును అని యూనిట్ ఇంచార్జ్ బూరాడు శ్రీనివాసరావు తెలియజేశారు.

పారిశుధ్య కార్మికులకు అన్యాయం చేయకండి : సీపీఎం

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో ప్రజలందరికీ 150 మంది పారిశుధ్య కార్మికులు రోజు కాలువలు, రోడ్లు, చెత్త సేకరణ చేస్తూ ప్రజలకు అనారోగ్యాలు రాకుండా పారిశుధ్య సేవలందిస్తున్నారని. వీరు నివసిస్తున్న వీధిలో ఒకే ఇంట్లో 3,4 కుటుంబాలు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. వీళ్ళ ఉంటున్న వీధులు 3 అడుగుల రోడ్లు గాలి వెలుతురు లేని సందులు ఉంటాయి. వెనుక ఉన్న పాత కంపోస్ట్ యార్డ్ ఎకరా 50 సెంట్లు స్థలం1990లో స్వీపర్ కాలనీ కడతామని 34 సంవత్సరాల క్రితం 361లు కట్టించు కున్నారు. ఇంతవరకు కాలనీ కట్టలేదు. సరి కదా ఆ స్థలంలో మురికి నీరు శుద్ధి ప్లాంట్ కడతామని చెబుతున్నారని మనుషులు జీవనము ఎక్కువ ...?ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శంకరరావు ఆరోపించారు ఇల్లు ప్రభుత్వం నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి వినతి పత్రం అందజేశారు.

శ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణానికై విరాళం

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణం నిమిత్తం చీపురుపల్లి వాస్తవ్యులు కుమారం ప్రెసిడెంట్ ముళ్ళు రమణ లక్ష 116 రూపాయలు విరాళంగా అందజేశారు శ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఆయన 100,116 రూపాయలు నగదును సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్ వి జి శ్రీనివాసరావు గంట్యాడ విష్ణుమూర్తి, దిలీప్ కుమార్ ధనుకా స్వాములకు, ఇప్పిలి తిరుమల ముళ్ళు పైడిరాజుల తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ మీద నుంచి జారీ పడి పలువురికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర- రేగిడి : విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండల కుమ్మరి అగ్రహారం గ్రామ సమీపం లో ఏదురుగా వస్తున్న వాహనం తప్పించబోయి మోటార్ సైకిల్ స్కిడ్ కావడంతో సంతకవిటి మండలం పొనుగుటివలస గ్రామానికి చెందిన తొంపల సంతు 20 సం,శాసపు అంజి 20సం,యండవ ప్రసాద్ 17 సం.జారీ పడి తీవ్ర గాయాలు పాలయ్యారు.అక్కడే ఉన్న స్థానికులు 108 కు సమాసారం ఇవ్వగా అటుగా వస్తున్న రాజాం 108 సిబ్బంది సమాసారం అందుకొని సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగతులను ఈఎంటి మీసాల ఈశ్వరరావు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం రాజాం హాస్పిటల్లో అడ్మిట్ చేయడం జరిగింది. రవికుమార్ ఉన్నారు.

జీడిపంట రైతులు పంట బీమా ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట మండలం ముసిడిపల్లి గ్రామంలో వాతావరణ ఆధారిత పంటల భీమా పథకంలో భాగంగా జీడి పంటలకు ప్రభుత్వం భీమా సౌకర్యం కల్పిస్తుందని ఉద్యానవన శాఖ అధికారి తెలిపారు జీడి సాగు రైతులు ఎకరానికి 1500 చొప్పున ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాలని సూచించారు పంటల భీమా సౌకర్యం పొందేందుకు 1 బి మరియు ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా పంట సాగు ధ్రువపత్రము తీసుకొని సి ఎస్ సి లో ఆన్లైన్ పోర్టల్ లో ఈనెల 15వ తారీకు లోపు నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి అనిత విహెచ్ఎ లావణ్య ప్రభ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కార్తీక సోమవారం సందర్భంగా పట్టణంలోని శ్రీ పశుపతి నాథేశ్వరస్వామిఆలయానికి తెల్లవారుజామునుండి భక్తులు పోటెత్తారు.శ్రీస్వామివారి స్ఫటిక శివలింగానికి అర్చకులు క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం విశేష హారతులు ఇచ్చారు.భక్తులుఆకాశదీపాలు వెలిగించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాత్రి శ్రీ ప్రసన్న న్రుత్యకళానికేతన్ వారిచే ఇబ్రహీం ఖాన్, డాక్టర్.భైరవభట్ల విజయాదిత్య నరసింహస్తోత్రం, అరుణాచలం,చిదంబరం లలో శ్రీ స్వామిని స్తోత్రాలను న్రుత్యరూపాలతోఅలరించారు. అంతకు ముందు కళా నికేతన్ విద్యార్థులు గణేషకౌతం,అలరిప్పువంటి న్రుత్యాలతో అలరించారు. శారదాసేవాసంఘం అధ్యక్షుడు చెరుకూరి శ్రీధర్,అల్లాడరమణ, కార్యదర్శి గుడిశా శ్రీనివాస్ తదితరులు లు కళాకారులను అభినందించారు.